
the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 25 పుటలు : 28 జూన్ -జూలై - ఆగస్టు 2024




చిగురు

ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

the timbaktu collective
life, we celebrate you



## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం,

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు,
మిళిత పిల్లలు

సంపాదకీయం :

దీక్ష , ఆర్.ధనుష్ ఆత్రేయ, మోక్షిత,
వై.హన్సిని , మహాలక్ష్మి, యామిని,
బి.లోహిత్ క్రిష్ణ , రాజేష్.



ముద్రణ: బి.ఎఫ్.ప్రింటర్స్, పెనుకొండ.

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

ప్రియమైన మిత్రులారా!
అందరికీ దినోత్సవ
శుభాకాంక్షలు.

### సంపాదకీయం

వచ్చింది వచ్చింది స్వాతంత్రం
తెచ్చింది తెచ్చింది సంబరం

తోరణాలను కట్టేద్దాం
పాటలు ఎన్నో పాడేద్దాం

అల్లరి ఆటలు ఆడేద్దాం
జెండాలు చేత పట్టేద్దాం

ఊరేగింపుగా వెళ్ళిపోదాం
నేతల గురించి చెప్పేద్దాం

నీతిగా మనము బతికేద్దాం
జాతీయగీతం పడేద్దాం
మిఠాయి తీసుకుని వెళ్దాము

కే.జాహ్నవి , ఎస్.దీక్ష , ఎం.గుణవర్ధన్,
వై. హన్సిని, సి.ఓం నాథ్.

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే

the timbaktu collective
life, we celebrate you

# ఇది నా పుస్తకం

నా పేరు:........................................

తరగతి:........................................

బాలల సంఘం:................................

గ్రామం:........................................

మండలం:.....................................





ఆర్. యశ్విని ,
శ్రీ రామ బాలల సంఘం ,
రెడ్డి పల్లి , రొద్దం



# ఇందులో


1. గుణింతాలతో కథ : ధీమ.......................05
2. సూక్తులు – పొడుపు కథలు...................06
3. మేము రాసిన కథ: ధైర్యం ...................07
4. గేయాలు.........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!....................09
6. బాలసాహిత్యం................................10
7. నేరేడు – ఈనేడు.............................11
8. జనరల్ నాలెడ్జ్: ...............................12
9. సైన్సు ముచ్చట్లు :.............................13
10. వికాసం.......................................14
11. జంతువులను గుర్తించడం..................16






ఎం సి. ధను , 5 వ తరగతి,
శ్రీ రామ బాలల సంఘం
రెడ్డి పల్లి ,రొద్దం ,



హెచ్. ఝాన్సీరాణి , 8 వ తరగతి,
నేతాజీ బాలల సంఘం
దొడగట్ట , రొద్దం ,




12. ఇంగ్లీష్ మరియు తెలుగు కథ...............17
13. పాట : ..........................................18
14. కథకు బొమ్మ...................................20
15. ఊహావిహారం.................................21
16. తెలుగు నేర్చుకుందాం! ........................22
17. లాజికల్ రీజనింగ్.........................23
18. ఇంగ్లీష్ – వింగ్లీష్...........................24
19. నేను గీసిన చిత్రం...........................25
20. ప్రకృతితో సహజీవనం ....................27




## సంపాదకీయం :

దీక్ష , ఓంనాథ్, ఆర్.ధనుష్ ఆత్రేయ, మోక్షిత,
వై.హన్సిని , మహాలక్ష్మి, యామిని, బి.లోహిత్ క్రిష్ణ , రాజేష్.



పి . ధనుజయ,
తామర బాలల సంఘం

the timbaktu collective
life, we celebrate you

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

సా → రం, రు, కు, ము, కి

ఆ, రే, నీ, రా, లే → వు


కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

సమం వలయం

విలయం విజయం

వినయం ఆలయం


హెచ్. శ్వేత, ఐదో తరగతి,
గొందిపల్లి, పెనుగొండ మండలం.



# ధీమ

మా ఊరు పేరు హరియంచెరువు. మేము బాలల సంఘంలో ఒకరితో ఒకరు కలిసిమెలిసి బాగా ఆడుకుంటాము.

ఒక రోజు బాలల సంఘంలో మేము ఒక ఆలోచన చేసినాము. అది మేము అదరం కలిసి ఒక మంచి తోటను పెంచాలని.
మేము అందరం వెంటనే ఒకే మాట మీద ఇంటికిపోయి,పార, కొడవలి తీసుకొని , ఒక మంచి చోటును ఎంపిక చేసి, తోటకు అనుకూలంగా తయారు చేశాము.
తరువాతి రోజు నేలలో పూలు, ఆకుకూరలు, కూరగాలయాల పైరు నాటినాము. రోజూ నీరు పోశాముఈ మూడు వారాలలో తోట బాగా పెరిగింది.
మంచి మంచి పూల తోటి , ఆకు కూరలు, కూరగాయలతో కళకళ లాడింది. చూసిన వారందరూ తోటను బాలల సంఘం వారు కలసిమెలసి బాగా పెంచారని పొగిడారు.
ఈ మాటలతో మాకు చాలా సంతోషమైంది. కనుక మేము ఈ విషయం మీతో పంచుకోవాలనిపించింది.
ఈ విధంగా కలసి మెలసి ఉంటే ఏదైనా సాధించగలమనే ధీమా మాకు కలిగింది.



అశోక్, 7వ తరగతి, హరియంచెరువు ,
జాబిల్లి బాలల సంఘం, సి.కె.పల్లి(మం) .

1. తనను తానే మింగి మాయమవుతుంది ఏమిటది?
2. చిన్న పాపకు చాలా చీరలు ఏమిటవి?

డి. నజ్మ ,జాజిపూల బాలల సంఘం,
చంద్రగిరి, పెనుగొండ మండలం.



కె.జాహ్నవి, బి.ఎం.రాధిక ,
తంగేడు బాలల సంఘం
దుద్దేబండ , పెనుకొండ ,





వెంకట కృష్ణ నాయక్,
పెద్దమ్మతల్లి బాలల సంఘం ,
సుద్దకుంటపల్లి





బి. లహరిక , 8 వ తరగతి,
అంబేద్కర్ బాలల సంఘం ,
సి.కె.పల్లి.(మం)

## పాట

మేమంతా పిల్లలం
బాలల సంఘాల పిల్లలం

బడి నుంచి ఇంటికి వస్తాము
కాళ్లు చేతులు కడుగుతాము
చక్కగా మేము తయారవుతాము
సంఘానికి మేము వెళ్తాము

చిన్నారి నేస్తం తీసుకుంటాము
ముందుగా పాటను పాడేస్తాం
అభినయంతో గేయాలు పాడుతాము
ఆటలెన్నో ఆడతాము .

బొమ్మకు రంగులు వేసేస్తాం
కథను చదివి బొమ్మ గీసేస్తాం
బొమ్మను చూసి కథ రాసేస్తాం
ఇంగ్లీష్ వింగ్లీష్ నేర్చుకుంటాం.





రాచూరు, సంగం పిల్లలు,
ఝాన్సీ లక్ష్మీబాయి బాలల సంఘం.

## చింతాకు చిత్రాన్నం

చింతాకు చిత్రాన్నం తయారు చేయడానికి ముందుగా అన్నం వండుకుని పెట్టుకోవాలి. తరువాత పోపు పెట్టి అనగా తిరగమాత వేసి , దానిలోకి చింతాకు వేసి కాస్త పచ్చిమిరపకాయలు, ఉప్పు పసుపు చెనిగిత్తనాలు వేసి కాసేపు వేయించాలి.

అంతే ఇందులో అన్నం వేసి కలపాలి మనకు కావాల్సిన చింతాకు చిత్రాన్నం తయారైనది.

ఇలాగే కాస్త కారం తోటి ఉంటే అలాగే తినవచ్చును లేదా మనకు నచ్చిన చట్నీ లేదా కారంపొడి వేసుకుని తినవచ్చును.
చింతాకు చిత్రాన్నం చాలా బాగుంటుంది నాకు చాలా ఇష్టం. మీకు నచ్చితే చేసుకొని తిని చూడండి.

కె. శ్రీ వర్ధన్ , ఏడవ తరగతి, కానుగులకుంట గ్రామం ,
రామగిరి మండలం.

the timbaktu collective
life, we celebrate you



కింది వాటిని కలుపుతూ పదాలను రాద్దాం! కలపగా వచ్చిన పదాలను ఎక్కువ సార్లు చదువుదాం! ఈ పదాలు నోటికి వచ్చే వరకు పలుకుతూ,రాద్దాం!

తా, చా, కా, పా, లా — వు

_______ _______ _______ _______ _______

ప — లుకు, సుపు, రుసు, రువు, రుపు

_______ _______ _______ _______ _______

బ — లం, రువు, తుకు, డాయి, డవ, లగం

_______ _______ _______ _______ _______ _______

సా — ధన, కు, లు, రం, న, మ

_______ _______ _______ _______ _______ _______

కె.మైథిలి ,5 వ తరగతి ,
కుందేలు బాలల సంఘం,
ప్రకృతి బడి, టింబక్టు



# ధైర్యం

ఒక బడిలో రవి,రాజు మరియు రఘు అనే ముగ్గురు మిత్రులు ఉండేవారు. వీరు కలసి మెలిసి ఎంతో చక్కగ చదువుకుంటూ ఉండేవారు.

ఒక రోజు బడిలో మధ్యాహ్నం భోజనం చేస్తుండగా రవి భోజనం కొద్దిగా చెడువాసన గుర్తించి " మిత్రులారా! ఈ ఆహారం కొద్దిగా చెడువాసన వస్తున్నది. వెళ్ళి **HM** గారికి చెబుదాము " అని అంటాడు. కానీ మిత్రులు " నోరుమూసుకుని తిను అందరిలాగే మనకెందుకురా" అని అంటారు. సరేలే అని ఉరికే ఉన్నాడు రవి.

ఇలా రెండు మూడురోజులు గడిచినది. గడిచెపోయాయి. నాలుగవ రోజు భోజనం చేస్తుండగా పలావు అన్నంలో పురుగులు కనిపించాయి. వాటిని తీసివేసి అన్నం తిన్నారు.

మరుసటిరోజు రాజు బడికి రాలేదు. అదే రోజు రవి, రఘు రాజు వాళ్ళ ఇంటికిపోయి విషయం ఏమిటని అడగగా " రాజుకి ఆరోగ్యం బాగాలేదు, డాక్టరుకు చూపిస్తే ఫుడ్ పాయిసన్ అయ్యినది అని చెప్పారు." అని రాజు వాళ్ళ అమ్మానాన్న అన్నారు.

తినే ఆహారం దేనితోనో కలసి విషపూరితమైనది . అనగా మన శరీరానికి సరిపడని ఆహారం తిన్నప్పుడు విషపూరిత మవుతుంది .

బడిలో పలావ్ అన్నం లో గల పురుగులు తీసేసి తిన్నాము. పురుగులు పోయాయి కానీ వాటి యొక్క విషము అందులో ఉడడమే కారణం అని మిత్రులు గ్రహించారు .

వెంటనే **HM** గారిని కలసి జరిగిన విషయం తెలియజేశారు.**HM** గారు వెంటనే వంట మనుషుల పిలిచి మట్లాడారు. ఇకపై శుభ్రంగా చేయాలి అని గట్టిగా చెప్పాడు. అప్పటి నుండి ఆహారం మంచిగా వండుతున్నారు.



భారతి , 7వ తరగతి ,
జనని బాలల సంఘం , రొద్దం (మం)

కింది గేయాలను అభినయంతోటి బాగాపాడుదాం!.
మనకు నచ్చిన లయతోటి ఎక్కువ సార్లు పాడుదాం!



# అంకెలు

అంకెలు అంకెలు అంకెలు
మనకెంతో ముఖ్యము అంకెలు
ఒకటి ఒకటి ఒకటి
మనిషికి ముక్కు ఒకటి
చుక్కల్లో చంద్రుడు ఒకటి
వేడినిచ్చే సూర్యుడు ఒకటి
రెండు రెండు రెండు
మనిషికి కాళ్ళు రెండు
సైకిల్ చక్రాలు రెండు
రైలుకు పట్టాలు రెండు
మూడు మూడు మూడు
పొయ్యికి రాళ్ళు మూడు
శివునికి కళ్ళు మూడు
ఆటో చక్రాలు మూడు
నాలుగు నాలుగు నాలుగు
వేదాలున్నవి నాలుగు
వర్ణాలున్నవి నాలుగు
ఆవుకు కాళ్ళు నాలుగు
ఐదు ఐదు ఐదు
పాండవులందరూ ఐదు
ఒక చేతికి వేళ్ళు ఐదు
సింధు ఉపనదులు ఐదు
ఆరు ఆరు ఆరు
అరడజను అంటే ఆరు
రుచులు ఉన్నవి ఆరు
ఏడు ఏడు ఏడు
ఇంద్రధనస్సులో రంగులు ఏడు
వారంలో దినములు ఏడు
తిరుపతి వెంకన్న కొండలు ఏడు
ఎనిమిది ఎనిమిది ఎనిమిది
దిక్కులు మూలలు ఎనిమిది
రాయల కవులు ఎనిమిది
శివాజీ మంత్రులు ఎనిమిది
తొమ్మిది తొమ్మిది తొమ్మిది
విశ్వం గ్రహాలు తొమ్మిది
పంటలు దానాలు తొమ్మిది
ఆదిశక్తికి రాత్రులు తొమ్మిది

బి హనుమంతప్ప
టీచర్ ప్రకృతి బడి

గులాబి పువ్వు చెప్పింది
పువ్వుల రాణి నేనని
బంతిపూవ్వు చెప్పింది
బంగారు రంగు నాదని
చామంతి పువ్వు చెప్పింది
చలికాలంలో పూస్తానని.
మల్లెపువ్వు చెప్పింది
మండు ఎండలో వస్తానని
అన్ని పువ్వులు అన్నాయి
కమ్మని తేనెని ఇస్తామని .





వీ.లిఖిత, ఏడవ తరగతి, శేషంపల్లి ,
అల్లూరి సీతారామరాజు బాలల సంఘం,
రామగిరి మండలం.

ఎండాకాలం వెళ్ళింది
వర్షాకాలం వచ్చింది
వానలు బాగా వచ్చాయి.
చెరువులు కుంటలు నిండాయి.
వేడి బాగా తగ్గింది
పచ్చని గడ్డి మొలచింది .
పశువులు మేత తిన్నాయి
నీరు బాగా తాగాయి
కమ్మని పాలు ఇచ్చాయి
కష్టాలన్నీ తీరాయి
ఊరిని కళగా చేశాయి .




టి. రామ్ చరణ్ , ,
7 వ తరగతి ,
సరోజినీ నాయుడు
బాలల సంఘం ,
పోలేపల్లి, రామగిరి





వెన్నెల బాలల సంఘం ,
బూచర్ల, రొద్దం మండలం.

కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!



# పదవినోదం

| | | | | |
|---|---|---|---|---|
| 1 పా | | 8 | 9 ల | |
| | | 2 క | | 10 లు |
| 3 | | | | కు |
| ట్ట | | | 6 ఊ | |
| | 7 శు | | | ము |

## ఆధారాలు

**అడ్డం :**

1.బడి

2. పగలు

3.చిలుక

6.ప్రదేశం

7.కుక్క

**నిలువు:**


1. దసరా రోజు చూచే పక్షి

6. బియ్యం పై పొట్టు

8. కూర

9. వందవేలు

10. తిరగబడిన జంతికలు



" ఆనంద పరవశము " ఈ అక్షరాలతో పదికి తక్కువ కాకుండా వీలైనన్ని అర్థవంతమైన పదాలు రాయండి.



సహకారం:
ఎన్.లక్ష్మి ,టింబక్టు

# పాడుకుందాం!



కొండా కోన తిరిగాము
కాయ కసరు తెచ్చాము

వాగు వంక ఈదాము
గంతులు గెంతులు వేశాము

రాయి రప్ప దాటాము
తిప్పలు మేము పడ్డాము

చెట్టు పుట్ట ఎక్కాము
పువ్వులు దోసిడు తెంచాము

ఇసుక నీటిలో పొర్లాము
నత్తలు , గవ్వలు ఏరాము

సంపద చూసి మురిశాము
హాయిగా ఇంటికి చేరాము



గంగమ్మ, టీచర్
ప్రకృతి బడి

# గేయం

చింత చిగురు కాసింది
చింత చిగురు తెచ్చాము

చింతాకు పప్పు చేసాము
అన్నం పప్పు తిన్నాము

చింతాకు పప్పు
కమ్మగా ఉందని చెప్పాము.



ఈ .వర్షిత, మూడో తరగతి,
చంద్రాయుడు బాలల సంఘం,
అక్కంపల్లి ,రామగిరి మండలం.



నితిన్ , మొగ్గ వాలెంటీర్ ,
శ్రీ హరిపురం , రామగిరి




## నేరేడు – ఈనేడు

హలో! చిన్నారి నేస్తం పాఠకులారా!

నేను నేరేడు చెట్టును, మిర్టేసి కుటుంబానికి చెందిన స్థానిక జాతికి చెందుతాను. నన్ను ఆంగ్లములో **Black plum** అని, శాస్త్రీయంగా సైజీజియమ్ కుమిని అంటారు.

దృఢమైన కాండము తో అనేక శాఖలతో దాదాపుగా 8 నుంచి 15 మీటర్ల పొడవు పెరుగుతాను. దృఢమైన కొమ్మలు తెలుపు వర్ణములోను మరియు లేత కొమ్మలు ఎరుపు వర్ణములో ఉంటాయి.
నా యొక్క పత్రాలు 6 నుండి 12 సెం. మీ. పొడవుతో విశాలంగా మరియు కొన చిన్నగా ఉంటాయి.
ప్రతి సంవత్సరం జూన్ మరియు జులై మాసాలలో ఫలాలను అందిస్తాను. ఈ యొక్క ఫలాలు ఒకే ఒక విత్తనమును కల్గియుండి, తీపి మరియు వగరు కలగలిపిన రుచితో ఉంటాయి.

ఇవి ఊదా లేదా నలుపు రంగులో ఉంటాయి. వీటిని మానవులు తినడం వల్ల, వారి శరీరంలోని రక్తములోని చెక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడంలో తోడ్పడతాయి.
అంతేకాకుండా నా యొక్క శరీర భాగాలలో మరియు ఉత్పత్తుల్లో చాలా రకాల ఔషధ గుణాలు ఉన్నట్లుగా కనుగొన్నారు. ముఖ్యంగా కడుపు నొప్పి, మూత్రవిసర్జన, మధుమేహం, విరేచనాలు వంటి వాటికి విరుగుడును, అలాగే యాంటీ ఆక్సిడెంట్, యాంటీ క్యాన్సర్, యాంటీ బాక్టీరియల్ వంటి మొదలైన వాటికి ఔషధకారిణిగా మరియు జింక్, క్రోమియం, వెనాడియం, సోడియం మరియు పొటాషియం వంటి మూలకాలు కలవు.



నేను కల్పవల్లి అడవిలో కోగిర, కంభాలపల్లి, శ్యాపురం, ముష్టికోవెల, పోలేపల్లి మరియు అక్కంపల్లి ప్రాంతాలలో సహజ సిద్ధంగా పెరుగుచున్నాను.
నాలాగే మన పరిసర ప్రాంతాలలో చాలా రకాల స్థానిక జాతుల మొక్కలు ఔషధ గుణాలను కల్గి ఉన్నాయి. వాటిని గుర్తించి, సంరక్షిస్తారని ఆశిస్తున్నాను.





రచన: పాండవ గంగాధర్,
రీసర్చ్ అసోసియేట్,
కల్పవల్లి ప్రోగ్రాం,
టింబక్టు కలెక్టివ్, చెన్నేకొత్తపల్లి.

## పొడవులను కొలిచే పద్ధతులు

బెత్తెడు మూడు = అంగుళాలు దాదాపుగా
జానెడు = మూడు బెత్తెలు
అడుగు = 12 అంగుళాలు
మూర =రెండు జానలు
గజం =మూడు అడుగులు
పర్లాంగ్ = 220 గజాలు
మైలు = ఎనిమిది పర్లాంగులు.
క్రోసు = రెండు మైళ్ళు.



వి.దీక్షిత్ కుమార్, 7వ తరగతి,
మందారం బాలల సంఘం,
ఇస్లాపురం, పెనుగొండ మండలం.

1. అంతరిక్షంలో పండించిన మొదటి పంట ఏది?

2. చేపలు దేని సహాయంతో ఊపిరి పీల్చుకుంటాయి.

3. కళ్ళు లేని జీవి ఏది .

4. అత్యంత తక్కువ జీవితకాలం కలిగిన జీవి ఏది.



ఎం.తాప్సికా రెడ్డి, ఆరో తరగతి,
పెనుబోలు, తంగేడు బాలల సంఘం,
రామగిరి మండలం.

1. బంగాళదుంప 2. మప్పల
3. వానపాము 4. దోమ

# తెలుసుకుందాం ..



ఒక సువాసన ద్రవం సాధారణంగా పువ్వులు మరియు సుగంధాల నుంచి తీసిన ముఖ్యమైన నూనెల నుండి తయారవుతుంది, ఇది శరీరానికి ఒక ఆహ్లాదకరమైన వాసన ఇవ్వడానికి ఉపయోగిస్తారు.

అష్టగంధాలు లో ఒక సుగంధము 'అత్తరు. ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ లో హర్షవర్ధనుడు అక్బర్ చక్రవర్తులు 'అత్తరు' పరిశ్రమకు సౌకర్యాలు సమకూర్చారని 'అయి–నీ–అక్బర్' గ్రంథంలో ఉన్నదట.

అత్తర్ పరిమళం మనస్సుకు ఎంతో హాయినిస్తుంది. మల్లెపూలు, గులాబీ రేకులు, గంధపు చెక్కలు, మొగలి పువ్వుల ఆవిరే అసలైన అత్తర్. ఎంత కాలం ఎక్కువగా భద్రపరిస్తే అంత సువాసనను వెదజల్లుతుంది. పలుమార్లు దుస్తులను ఉతికినా సువాసన అట్లాగే వుంటే అదే అసలు సిసలైన అత్తర్. అత్తర్ తయారీలో పువ్వులు వినియోగిస్తే ఫర్ఫ్యూమ్‌లో ఆల్కహాల్‌ను వినియోగిస్తారు. ఎన్నో వేల పూలను గ్రైండ్ చేస్తే వచ్చేది కొద్దిపాటి పరిమళం మాత్రమే. ఇష్టంలేని అత్తరు వాసన పీల్చితే శ్వాసకు ఇబ్బంది. వేసవి కాలంలో ఖస్, ఇత్రేగిల్ అత్తర్‌లు చల్లదనాన్ని ఇస్తాయి. చలి, వర్షా కాలాలలో షమామతుల్ అంర్, హీన, జాఫ్రాన్, దహనల్‌ఊద్ వంటివి వెచ్చదనాన్ని ఇస్తాయి. వేసవి కాలంలో దహనల్‌ఊద్ వాడితే ముక్కు నుండి రక్తం కారడం ఖాయం.

ఒక తులం మామూలు అత్తర్ రూ. 200 వరకు ఉండగా దహనల్ ఊద్ తులానికి రూ. 2వేల నుండి 6 వేల ధర ఉంది.100 గ్రా. 'హీనా' అత్తరు 12 వేలు మొదలుకొని 13 వేలు, 15 వేల వరకు ఉంటుంది.



### గాఢత మరీ ఎక్కువగా వద్దు..

గాఢత మరీ ఎక్కువగా ఉండే పెర్ఫ్యూమ్ వల్ల ఇతరులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుంది. పెర్ఫ్యూమ్ స్మెల్ వల్ల మనకు కడుపులో తిప్పేస్తుంది. ఛీ ఏంట్రా ఈ వాసన అని మొఖం మీదే అనేస్తాం. అలా మనల్ని ఎవరూ అనొద్దంటే.. ఘాటు మరీ ఎక్కువ ఉండేవి తీసుకోకూడదు.

### శరీర తత్వానికి దగ్గరగా..

మీరు ఎంచుకునే పెర్ఫ్యూమ్ మనసుకి ఆహ్లాదాన్ని కలిగించేలా ఉండాలి. దాని వాసన మీ శరీర తత్వానికి దగ్గరగా ఉండేలా చూసుకోవాలి. ఇలా అయితే.. పెర్ఫ్యూమ్ ఎక్కువ సమయం పనిచేయడమే కాకుండా మీ శరీరం నుంచి ఎలాంటి చెమట వాసన రాకుండా కాపాడుతుంది.

సాధారణంగా పెర్ఫ్యూమ్ ఎక్కువగా వాడే వాళ్లకు చర్మ సంబంధ సమస్యలు వస్తుంటాయి. అయితే ఇటీవల కాలంలో పెర్ఫ్యూమ్ తయారీలో వాడతున్న రసాయనాలతో మానసిక సమస్యలు కూడా వస్తున్నాయని ఓ సర్వేలో తేలింది. అందులో భాగంగానే మానసిక ఒత్తిడి, తలనొప్పి లాంటి సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.
మంచి వాసన వస్తోందని అతిగా పెర్ఫ్యూమ్స్ వాడితే చర్మవ్యాధులతో పాటు ముక్కు, కళ్లు, గొంతు నొప్పి, మతిమరుపు, శ్వాసకోశ వ్యాధులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు పెర్ఫ్యూమ్‌లో ఉండే రసాయనాలు పురుషుడి లైంగిక సామర్థ్యాన్ని కూడా దెబ్బతీస్తాయని సర్వేలో వెల్లడైంది.
అందుకే వీలైనంత తక్కువగా పెర్ఫ్యూమ్స్ వాడడం మంచిది. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో వాడాల్సి వస్తే తక్కువ మోతాదులో వాడాలి. ముఖానికి దగ్గరగా సెంట్ కొట్టుకోకూడదు. సెంట్ బాటిల్‌ను నేరుగా చర్మానికి రుద్దడం చేయకూడదు.
చాలా దగ్గర్నుంచి సెంట్‌ను శరీరంపై స్ప్రే చేయకూడదు.

అలివేలమ్మ ,
సి.ఆర్.సి–
చెన్నేకొత్త పల్లి ,
చిగురు



the timbaktu collective
life, we celebrate you

# వికాసం

(Translation of the story: BLOOM)


There was once a beautiful flower which grew under the window of a big house, and a little girl who loved it.

అనగనగా ఒక అందమైన పువ్వు, ఒక పెద్ద ఇంటి కిటికీ దగ్గర పెరుగుతూ ఉండేది. ఒక చిన్న పాపకి ఆ పువ్వంటే చాలా ఇష్టం.



Every morning, on her way to school with her brother, the little girl would visit the flower.

ప్రతిరోజూ ఉదయం తన తమ్ముడుతో బడికి వెళ్ళే దారిలో చిన్న పాప ఆ పువ్వుని కలిసేది.



She would look at its beautiful petals, drink in its sweet smell, and wonder at the smoothness of its leaves and at their colour and shape.

ఆ పువ్వు యొక్క అందమైన రేకులను గమనిస్తూ, దాని సువాసనను ఆస్వాదిస్తూ, ఆ మొక్క ఆకుల ఆకారాన్నీ, రంగునూ, దాని నాజూకుదనాన్ని చూస్తూ ఆశ్చర్యపడేది.

'Good morning, beautiful flower,' she would say. 'I think you're wonderful. Thank you for being here for us. I love you,' and she would go to school happy.

"ఓ అందమైన పువ్వా నీకు శుభోదయం" అనేది."నువ్వు చాలా అందమైన దానివని నేను అనుకుంటున్నాను. నాకు నువ్వంటే ఇష్టం. మా కోసం ఇక్కడ ఉన్నందుకు ధన్యవాదాలు" అని చెప్పి ఆనందంగా ఆ పాప బడికి వెళ్లిపోయేది.



One morning, the man living in the big house woke up early and heard someone talking to his flower.

ఒక రోజు ఉదయాన, ఆ పెద్ద ఇంట్లో ఉండే వ్యక్తి త్వరగా నిద్ర లేచాడు. తన పువ్వుతో ఎవరో మాట్లాడటం విన్నాడు.

He looked out of his window and saw the little girl. 'How dare you talk to MY flower?' he shouted. 'Go away and never come near my flower again!'

తన కిటికీ నుండి చిన్న పాపను చూసాడు. "నా పువ్వుతో మాట్లాడటానికి నీకు ఎంత ధైర్యం" అని అరిచాడు. "ఫో! ఇంక ఎపుడూ నా పువ్వు దగ్గరకు రాకు!" అన్నాడు.

The little girl and her brother didn't like being shouted at, so they went to school another way.

తమపై అరవడం ఆ చిన్న పాపకూ, వాళ్ళ తమ్ముడికీ ఇష్టం లేదు. అందుకే ఇంక వాళ్ళు వేరే దారిలో బడికి వెళ్లేవారు.



The next day, when the sun rose, the flower did not open. And every day after that it stayed tight shut.

తరువాతి ఉదయం సూర్యుడు ఉదయించినపుడు, ఆ పువ్వు విచ్చుకోలేదు. ఆ తరువాత మరి ఏరోజూ ఆ పువ్వు విచ్చుకోకుండా అలా ముడుచుకొనే ఉంది.

The man was furious and sent for his gardener. 'What is the matter with my flower?' he demanded. 'Is it getting enough water?' 'Yes,' said the gardener.

చాలా కోపం వచ్చిన ఆ వ్యక్తి, తన తోటమాలిని పిలిచాడు. "నా పువ్వుకి ఏమయింది?" అని ఆ వ్యక్తి గద్దించాడు. "దానికి అవసరమైనంత నీరు దొరుకుతోందా?" "దొరుకుతోంది" అని ఆ తోటమాలి బదులిచ్చాడు.

the timbaktu collective
life, we celebrate you

'I water it every morning and evening.' 'Well, you're obviously not doing it properly,' said the man crossly. 'I can see I am just going to have to do it myself.'

"నేను దానికి ఉదయం అలాగే సాయంత్రం నీరు పోస్తాను" అని అన్నాడు. "అయితే ఆ పని నువ్వు సరిగా చెయ్యట్లేదు అని నాకు కనిపిస్తోంది" ఆ వ్యక్తి కోపంగా అన్నాడు. "ఆ పని ఇంక నేనే చెయ్యాలి అని నాకు అర్థం అయ్యింది" అన్నాడు.

And so every morning he got up and watered the flower, and every evening before he went to bed he watered the flower. But it still refused to open.

అప్పటినుండీ ఆ పూల మొక్కకి తానే ప్రతి ఉదయం నిద్ర లేవగానే నీళ్లు పోసేవాడు. అలాగే ప్రతి సాయంత్రం నిద్రపోయే ముందు నీళ్లు పోసేవాడు. అయినా ఆ పువ్వు విచ్చుకోలేదు.

'Maybe it needs more shade?' said the man. 'The sun is very hot in the middle of the day.'

"బహుశా దానికి మరింత నీడ కావాలేమో" అనుకున్నాడు ఆ వ్యక్తి. "మధ్యాహ్నం సమయంలో చాలా ఎండగా ఉంటోంది."

'I have made sure it has plenty of shade,' said the gardener. But the man said, 'well, you're obviously not doing it properly.

"దానికి తగినంత నీడ తగిలేటట్లు నేను చూస్తున్నాను" అన్నాడు తోటమాలి. "అయితే ఆ పని నువ్వు సరిగా చెయ్యట్లేదు అని నాకు కనిపిస్తోంది" ఆ వ్యక్తి అన్నాడు. "ఆ పని ఇంక నేనే చెయ్యాలి అని నాకు అర్థం అయ్యింది" అన్నాడు.

I can see I am just going to have to do it myself.' So every day, when the sun was at its highest, he took his umbrella and shaded the flower from the heat. But it still didn't open.

అప్పటి నుండి రోజూ మిట్ట మధ్యాహ్నం వేళ అతడు తన గొడుగు పట్టుకొని, ఆ పువ్వును వేడి నుండి కాపాడేవాడు. అయినా ఆ పువ్వు విచ్చుకోలేదు.





He watered the flower in the morning and shaded it from the midday sun and watered it again just before he went to bed.

అతను ఉదయాన్నే పూలమొక్కకి నీళ్లు పోసి, మధ్యాహ్నం ఎండ పడకుండా నీడ కాచి, సాయంత్రం నిద్రపోయే ముందు మళ్ళీ ఇంకొకసారి నీళ్లు పోసేవాడు.

The man began to talk to it. He told it how wonderful he was, how lucky it was to be his flower, and how important his job was. But it still didn't open.

ఆ వ్యక్తి ఆ పువ్వుతో మాట్లాడటం మొదలుపెట్టాడు. తాను ఎంత గొప్ప మనిషో, తన పువ్వుగా ఉండటం ఆ పువ్వు చేసుకున్న అదృష్టమనీ, తన ఉద్యోగం ఎంత ముఖ్యమైనదో ఆ పువ్వుకి చెప్పాడు. అయినా ఆ పువ్వు విచ్చుకోలేదు.



He told it all about his problems, how busy he was, and the fact that nobody liked him.

ఆ వ్యక్తి తనకున్న అనేక సమస్యలనూ, తాను ఎంత తీరిక లేకుండా ఉంటాడో, తానంటే ఎవ్వరికీ ఇష్టం లేదన్న విషయాలన్నీ చెప్పాడు.

He complained about how his garden was rubbish, how if he didn't do everything, nothing got done properly, and how lonely he felt.


తన తోట పనికిమాలినదని, తానే ప్రతి పనీ చేయకపోతే ఏదీ సరిగా జరగదని, తాను ఎంత వంటరితనం అనుభవిస్తున్నాడో అని తన కష్టాలను చెప్పుకున్నాడు.

the timbaktu collective
life, we celebrate you



He ordered it to bloom for him to cheer him up.

అందుకే తనను ఆనంద పరచటం కోసం ఆ పువ్వును వికసించమని ఆజ్ఞాపించాడు.



The unhappy man called the gardener to him again. 'Before you say ANYTHING,' said the gardener, 'I don't know what the matter is.


అసంతృప్తితో ఉన్న ఆ వ్యక్తి మళ్ళీ తోటమాలిని పిలిచాడు. "మీరు ఇంకొక్క మాట అడిగే ముందు," అని మొదలుపెట్టాడు ఆ తోటమాలి. "విషయం ఏమిటో నాకూ తెలియదు.

All I know is that the flower hasn't opened since you sent away the little school girl who passed by it every morning.'

కానీ నాకు తెలిసింది ఏంటంటే – ప్రతిరోజూ ఉదయాన్నే ఈ పువ్వుని పలకరించే ఆ చిన్న పాపని మీరు పంపించివేసినప్పటి నుండీ, ఈ పువ్వు విచ్చుకోలేదు" అని చెప్పాడు.

'What did she do that I don't do?' said the man crossly. 'Well, she used to talk to it every day,' said the gardener.

"నేను చేయనిది ఆ పాప ఏం చేసింది?" ఆ వ్యక్తి కోపంగా అడిగాడు. "సరిగా చెప్పాలంటే ఆ పాప ఈ పువ్వుతో రోజూ మాట్లాడేది" అన్నాడు తోటమాలి.



'That can't be it,' said the man. 'I talk to it every morning, at midday and before I go to bed, and what I can say must be MUCH better than anything a little girl could say.' The man thought and thought.

"అదొక్కటే కాకపోవచ్చు" అన్నాడా వ్యక్తి. "నేనూ ఈ పువ్వుతో ఉదయం, మధ్యాహ్నం అలాగే నిద్రపోయే ముందు మాట్లాడతాను. అంతే కాదు, నేను మాట్లాడేది ఆ పాప మాట్లాడగలిగే దానికంటే చాలా బాగుంటుంది" అన్నాడు. ఆ వ్యక్తి చాలా సేపు ఆలోచించాడు.

'I can see I'm just going to have to ask that child to come back. Maybe she has some magic words which make the flower bloom.'

"ఇక ఆ పాపను మళ్ళీ రమ్మని పిలవాలి అనుకుంటా. ఈ పువ్వును విచ్చుకునే లాగా చేసే మంత్రం ఆ పాప మాటల్లో ఉన్నట్లుంది" అని అనుకున్నాడు.



So he went to the school gate and waited for the little girl and her brother to arrive.

అపుడు అతను ఆ పాప మరియు వాళ్ళ తమ్ముడూ చదువుకునే బడి బయట, వాళ్ళ కోసం ఎదురుచూశాడు.

'My flower has stopped blooming after you left,' said the man to the little girl.'Poor flower,' said the little girl.

కనిపించగానే ఆ పాపతో, "నువ్వు వెళ్లిపోయిన తరువాత నా పువ్వు విచ్చుకోవడం ఆపేసింది" అని అన్నాడు. "అయ్యో పాపం, ఆ పువ్వు" అంది ఆ చిన్న పాప.

'I've watered it and sheltered it and talked to it every day, but it still won't open,' and a tear rolled down his cheek.

"నేను దానికి నీరు పోసాను. ఎండ నుండి కాపాడాను. ప్రతి రోజూ మాట్లాడాను. అయినా నా పువ్వు విచ్చుకోలేదు" కళ్ళ నుండి నీరు కారుతూ ఆ వ్యక్తి అన్నాడు.

the timbaktu collective
life, we celebrate you

'What do you say to it?' said the  little girl, and her brother passed the man a hankie.

"ఆ పువ్వుతో మీరు ఏం మాట్లాడారు?" ఆ పాప  అడిగింది. ఆ పాప వాళ్ల తమ్ముడు ఆ వ్యక్తి కళ్ళు తుడుచుకోవడానికి రుమాలును అందించాడు.



'Well,' said the man, blowing his nose. 'I tell it how important I am and how lucky it is to be in my garden. I tell it how miserable I am.

తన ముక్కు చీదుకుంటూ ఆ వ్యక్తి ఇలా బదులిచ్చాడు. "నేను ఎంత గొప్ప వాడినో చెపుతూ, ఆ పువ్వు నా తోటలో ఉండటం దాని అదృష్టమని చెప్పను. నాకు ఎన్ని కష్టాలు ఉన్నాయో చెప్పాను.

I tell it how horrible everybody else is, and I order it to bloom to cheer me up. But it doesn't work.'

ఇతరులు ఎంత  భయంకరమైన వారో చెప్పి, దానిని విచ్చుకోమని ఆజ్ఞాపించేవాడిని. కానీ ఇది పనిచేయలేదు" అని అన్నాడు.

'Well,' said the little girl. 'Why don't you tell it how wonderful it is, thank it for being there, and how much you love it? That's what I always did.'

"సరే" అంది ఆ చిన్న పాప. "మీరు ఆ పువ్వుకి అది ఎంత అందమైనదో చెప్పి, అది అక్కడ ఉన్నందుకు ధన్యవాదాలు తెలిపి, దానిని ఎంతగా ఇష్టపడుతున్నారో చెప్పవచ్చు కదా. నేను ఎప్పుడూ అదే చేసేదానిని" అని అన్నది.

So the man ran home to his flower and said, 'You are wonderful.' And as he said the words, he realised for the first time how truly wonderful the flower was.

వెంటనే ఆ వ్యక్తి ఇంటికి పరుగెత్తి, తన పువ్వుతో "నువ్వు చాలా అందంగా ఉన్నావు" అని అన్నాడు. తాను ఆ మాటలు అనేటపుడు, మొదటిసారి ఆ పువ్వు నిజంగా ఎంత అందంగా ఉందో అతను తెలుసుకున్నాడు.


'I'm so lucky you grow in my garden,' he said, and as he said it he realised how truly lucky he was, and how he hadn't ever really looked at his flower properly, and how much he longed to see it and smell its perfume again.

"నువ్వు నా తోటలో ఉండటం నా అదృష్టం" అని అన్నాడు. తాను అది అన్నపుడు తానూ నిజంగా ఎంత అదృష్టవంతుడో, అలాగే తాను ఎప్పుడూ ఆ పువ్వును లోతుగా గమనించలేదనీ గుర్తించాడు. ఆ పువ్వునీ, దాని సువాసననీ తాను ఎంతగా కోరుకుంటున్నాడో తెలుసుకున్నాడు.

'I love you so much,' said the man at last, and as he said it, his own heart filled with love.

And the flower bloomed.

ఆఖరికి ఆ వ్యక్తి, "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని ఆ పువ్వుతో చెప్పాడు. అది అనేటపుడు అతని మనస్సు ప్రేమతో నిండిపోయింది. అప్పుడు ఆ పువ్వు విచ్చుకుంది.



పాజిటివ్ మాటలు ఎలా ప్రభావం చూపుతాయో తెలిపిన ఈ కథ యొక్క వివరాలు:

రచయిత: ఆన్ బూత్‌బీ (Anne Booth)

బొమ్మలు: రాబిన్ విల్సన్ ఓవెన్ (Robyn Wilson-Owen)

ఆంగ్లంలో పేరు: BLOOM;

ప్రచురణ: Tiny Owl Publishing Ltd.,London, 2020

సేకరణ: బబ్లు, టింబక్టు

అనువాదం: కార్తీక్, టింబక్టు





## A story about himalayan friends
## హిమాలయ స్నేహితుల గురించిన కథ

One day a bicycle made a trip to the mountains in himalayas. It was an interesting trip.

ఒక రోజు సైకిల్‌తో హిమాలయాల్లోని పర్వతాల పైకి వెళ్లింది.  ఇది ఆసక్తికరమైన యాత్ర.

The bicycle was very good and clever. Its name was Tiki.

సైకిల్ చాలా బాగుంది మరియు తెలివైనది. దాని పేరు టికి.

Tiki travelled from one state to another.

ఇప్ప టికీ ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి పర్యటించారు.

It went to the glacier and climbed the Mount Everest. Tiki wanted to find a friend with whom he could play.

హిమానీనదం వద్దకు వెళ్లి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించింది. టికి తనతో ఆడుకునే స్నేహితుడిని కనుగొనాలనుకున్నాడు.

One day when Tiki was riding he saw a boy who was on a wheelchair.

ఒకరోజు టికి రైడ్ చేస్తున్నప్పుడు వీల్ చైర్ మీద ఉన్న అబ్బాయిని చూశాడు.

His name was Miki and his wheelchair was called Wiki.

అతని పేరు మికీ మరియు అతని వీల్ చైర్‌ను వికీ అని పిలుస్తారు.

They became friends and went for adventures.

They were called the himalayan friends.

వారు స్నేహితులుగా మారారు మరియు సాహసాల కోసం వెళ్లారు.
వారిని హిమాలయ స్నేహితులు అని పిలిచేవారు.



మయన్
Mayan
Bengaluru

'క్క' ఒత్తు పదాలను నేర్చుకుందాం!

తా, ఆ, పా, నీ, లా — వు
_____
_____
_____
_____
_____

క, తు, రె, బొ, చె — మ్మ
_____
_____
_____
_____
_____

కింది పదాలను గీతలో తగిన విధంగా రాద్దాం.

అమ్మ నాన్న
_____
_____

అక్క అన్న
_____
_____

అత్త మామ
_____
_____



# జంతువులను గుర్తించడం.

మనం ఎక్కడికైనా ఒక ప్రాంతానికి వెళ్ళినాము. అంటే అక్కడ ఆ ప్రాంతానికి (జీవావరణం వ్యవస్థ ) అనుగుణంగా చాలా జీవులు నివసిస్తూ ఉంటాయి.

జంతువులు,పక్షులు, కీటకాలు, సరీసృపాలు, ఉభయచరాలు.

ఏవైనా సరే నివసించడానికి కొన్ని మౌలిక వసతులు కావాలి 1. నివాసం 2. ఆహారం 3.నీరు చాలా ముఖ్యమైన మౌలిక వసతులుగా మనం గుర్తించాలి.

నివాసంలో మనం చూసుకుంటే వాటి పిల్లలను పెంచి పెద్ద చేసుకోవడానికి అనుకూలమైన ప్రాంతాన్ని కూడా అవి ఎంచుకొని జీవిస్తాయి. ఒక ప్రాంతానికి మనం వెళ్ళినప్పుడు అక్కడ ఎలాంటి జీవులు ఉన్నాయని ఎలా గుర్తించాలి అంటే?

1. మొదటిది మనం డైరెక్ట్‌గా చూడడం ద్వారా
2. వాటి ఖాళీ గుర్తుల ద్వారా
3. ఆ జంతువుల మలవిసర్జన ద్వారా

మనం అక్కడ ఎలాంటి జంతువులు ఉన్నాయని గుర్తించవచ్చు





జంతువుల మలవిసర్జన భూమి మీద పడినప్పుడు అది ఎరువుగా మారి భూమి ఎంతో సారవంతంగా మారడానికి తోడ్పడుతుంది అంతే కాకుండా ఆ మలవిసర్జన పరిశీలనా కేంద్రాలకు తీసుకువెళ్లి పరిశీలిస్తే ఆ జంతువుల ఆహార అలవాట్లు కూడా మనం తెలుసుకోవచ్చు.

కొన్ని జంతువుల మలవిసర్జన కొన్ని పురుగులు గుండ్రంగా బంతిలా మార్చుకొని వాటిలో గుడ్లు పెట్టి వాటి పిల్లల్ని చేసుకుంటాయి.



గమనిక:

భారత వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 భారతదేశంలో గల జంతువులను సంరక్షించడం కోసం ఈ చట్టాన్ని ఏర్పాటు చేశారు.



ఎస్. ముఖేష్
కల్పవల్లి , టీం.

# పాట

అ అంటే అమ్మ రా
ఇ అంటే ఇల్లు రా
అమ్మా ఇల్లూ రెండు ఉండాలి మనకు 2

ప అంటే పలక బట్టి
బ అంటే బడికి పోయి
తెలుగు భాషను నేర్చుకుందాం మనం 2

క అంటే కలం పట్టుకు
చ అంటే చదువుతో
గమ్యాన్ని చేరుదాం మనం 2

తెలుగులో ఉన్న తీయదనం
ఏ భాషలోనూ లేదురా
తెలుగు పలుకులు పలుకుతూ
పరభాషను నేర్చుకుందాము 2

మరువకు మరువకు తెలుగును
తెలుగే మనకు బలమురా
జై తెలుగు తల్లి జై తెలుగుతల్లి



బి.లోహిత్ కృష్ణ , ఆర్.ధనుష్ ఆత్రేయ,
బి.రాధిక, వి.భువనేశ్వరి.

## పకపక ఇకఇక

భార్య: ఏమండీ తిరుపతికి వెళ్లడానికి
టికెట్స్ బుక్ చేయండి.
వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలి.
భర్త: టీటీడీ ఛానల్ పెట్టుకో.
కాసేపటికి ..
భర్త: ఏమే ఆకలేస్తుంది కాస్త అన్నం పెట్టు.
భార్య: అభిరుచి ఛానల్ పెట్టుకో.



వి.జానకమ్మ, 5వ తరగతి,
సింహం బాలల సంఘం,
మునిమడుగు, పెనుగొండ(మం).

## గేయం

వర్షం బాగా వచ్చెను
వర్షం నీరు కదిలెను

కాగితపు పడవలు చేసాము
ఇంటి బయటకు వెళ్ళాము

పిల్ల కాలువకు చేరాము
నీటిలో పడవలు వదిలాము

పడవల ముందుకు కదలాయి
ఆనందంగా ఎగిరాము
చక్కగా ఇంటికి చేరాము



కంచిసముద్రం, శివ బాలల సంఘం.

కింది కథ చదివి, కథకు అనుగునంగా
మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!


## కథకు బొమ్మలు గీయండి.

ఒక ఊరిలో రాము అనే ఒక బాబు ఉండేవాడు. రాము ఒక పేద కుటుంబానికి చెందినవాడు. రాము పేదవాడే కానీ చాలా మంచివాడు.
ఒక రోజు రాము నడుచుకుంటూ బడివైపు పోతువుంటే దారిలో ఒక చిలుక పడిపోయింది.

దానిని చేతిలోకి తీసుకొని బాగా పరిశీలించి, దానికి గాయమైనది అని తెలుసుకుంటాడు.
చిలుకను ఇంటికి తీసుకొనిపోయి దాని గాయానికి పసుపు రాసి , నీరు మరియు ఆహారం అందిచాడు.

రెండు వారాలలో చిలుకకు గాయం మానిపోయినది. గాయం మనిపోగానే చిలుకను ఊరి బయట అడవిలో వదిలేశాడు. అది హాయిగా అడవిలోకి చేరుకుంది.
చిలుకకు చాలా సంతోషమైనది. రాము సహాయం చిలుక మరువలేకపోయింది. రోజు రామును తలుచుకునేది.

ఒక రోజు చిలుకకు మంచి మామిడి పండు దొరికినది దానిని నోట కరుచుకుని రాముకు అందజేసింది.
చిలుక సంతోషపడింది.



అనగనగా ఒక ఊరిలో ఒక అబ్బాయి  నాలుగో తరగతి చదువుతున్నారు. ఆ అబ్బాయి ప్రతిరోజు బడికి వెళ్తాడు. చదువు అంటే చాలా ఇష్టం.

తను రోజు బడికి వెళ్లాలంటే వాళ్ళ ఊరు నుంచి బడికి వెళ్ళే దారిలో ఒక నదిని దాటి వెళ్లాలి. ప్రతిరోజు నదిని దాటి అవతలి వైపుకు వెళ్లి చదువుకొని, తిరిగి ఈదుకుంటూ ఇవతలకు వచ్చేవాడు.




ఒక రోజు పడవలో ప్రయాణించే కొంత మంది ప్రయాణికులు ఈ బాబుని చూస్తే ఆశ్చర్యపోయారు. బాబు నువ్వు ఎవరివి ఈ నదిలో ఇలా ఎదుకుంటూ అటు ఇటు తిరుగుతున్న నీకు భయం అనిపించట్లేదా అన్నారు.
నాకేం భయం లేదండి. నేను ప్రతి రోజు ఈ నదిని దాటి అవతలి వైపుకి వెళ్లి చదువుకొని మళ్ళీ ఈదు కుంటూ ఇటువైపుకి వస్తా అన్నారు. ఈ మాటలతో ఆ పిల్లాడికి చదువుపై ఉన్న మక్కువను చూసి ప్రయాణికులు ఆశ్చర్యపోయారు.
మరి అంత ఇష్టంతో కష్టపడి నదిని ఈదుతూ వెళ్లి చదువుకున్న ఆ బాలుడు ఎవరో కాదు మన శ్రీ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారు.



ఎం. పి. ఎం. వీరబాబు,
చిలుక బాలల సంఘం,
కలిపి, రొద్దం మండలం.



కింది బొమ్మ ఆధారంగా పదాలు, వాక్యాలు, కథ, గేయం....
మనకు నచ్చిన విధంగా రాద్దాం!



## పై బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.





# రోజా పూలతోట

# ROJA'S GARDEN

Once upon a time, there was a girl named Roja. She had a garden with many flowers.
ఒకప్పుడు రోజా అనే అమ్మాయి ఉండేది.  ఆమెకు పూలతోట ఉంది.

One day, after school Roja was watering her rose plant.
ఒకరోజు స్కూల్ అయిపోయిన తర్వాత రోజా తన గులాబీ మొక్కకు నీళ్లు పోస్తోంది.

Suddenly an earthworm touched her toes. Roja shouted, "Who are you ?" "What are you doing in my garden?"
ఒక్కసారిగా వానపాము ఆమె కాలికి తాకింది . "ఎవరు నువ్వు?" అని రోజా అరిచింది. "మీరు నా తోటలో ఏమి చేస్తున్నారు?"

Earthworm responded, " Hi, I am Little Worm. This garden is my house."
వానపాము స్పందిస్తూ, "హాయ్, నేను చిన్న పురుగుని. ఈ తోట నా ఇల్లు."

Roja said , "No , I made this garden for my plants".
"లేదు, నా మొక్కల కోసం నేను ఈ తోటను తయారు చేసాను" అని రోజా అన్నారు.

" I live here with your plants. I am their friend" , Little worm replied.
"నేను మీ మొక్కలతో ఇక్కడ నివసిస్తున్నాను. నేను వారి స్నేహితుడిని" , చిన్న పురుగు బదులిచ్చింది.

" I don't believe you. How can you be their friend ?   You are a worm", said Roja.
"నేను నిన్ను నమ్మను. మీరు వారి స్నేహితుడు ఎలా అవుతారు? నువ్వొక పురుగువి" అని రోజా అన్నారు.

" You can ask your plants" , said the worm.
"మీరు మీ మొక్కలను అడగవచ్చు" , పురుగు చెప్పింది.

"Yes Roja, Little worm is our friend. He helps us to grow" , said the rose plant.
" How does he do that ?" asked Roja
"అవును రోజా, లిటిల్ వార్మ్ మా ఫ్రెండ్. అతను మాకు ఎదగడానికి సహాయం చేస్తాడు", గులాబీ మొక్క చెప్పింది.

" Little worm makes the soil healthy and helps us get more nutrients," the rose plant replied.
"అతను ఎలా చేస్తాడు?" అని రోజా ప్రశ్నించారు. "చిన్న పురుగు నేలను ఆరోగ్యవంతం చేస్తుంది. మరియు మరింత పోషకాలను పొందడంలో సహాయపడుతుంది" అని గులాబీ మొక్క జవాబిచ్చింది.

" Oh, is it ?" exclaimed Roja. " Yes , Little worm is our friend !!!", all the plants agreed together.
"ఓహ్, అదేనా?" అని రోజా రెచ్చిపోయింది  "అవును , చిన్న పురుగు మా మిత్రుడు !!!", మొక్కలన్నీ కలిసి అంగీకరించాయి.

"Then from today, you are my friend as well. Let's make this garden beautiful together", Roja said to Little worm.
"అయితే ఈరోజు నుండి నువ్వు నా స్నేహితుడివి కూడా. అందరం కలిసి ఈ తోటను అందంగా తీర్చిదిద్దుదాం", రోజా లిటిల్ వార్మ్‌తో అన్నారు.





# లాజికల్ రీజనింగ్

కింది సమస్యలకు ఒకదానితో ఒకదానికి లాజికల్ సంబంధం ఉంటుంది. దాని ఆధారంగా తెలివితేటలు వాడి సమాధానాలు రాయడం.

(అ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) మాట (ఆ) బాట
(ఇ) తోట (ఈ) వాత

(ఆ). 2B, 4D, ______ 8H
సిరీస్‌ను పూర్తి చేయండి.

(ఇ). మూడంకెల మిక్కిలి పెద్ద సంఖ్యకు తరువాత వచ్చు సంఖ్య?

(అ) 100 (ఆ) 999
(ఇ) 1000 (ఈ) 1001

(ఈ). మ, మా, ______,మీ,ము,మూ,
సిరీస్‌ను పూర్తి చేయండి.

(ఉ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) కుంటే ఆట (ఆ) రింగు ఆట
(ఇ) ఫుట్ బాల్ (ఈ) క్రికెట్

(ఊ) కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) పార (ఆ) కొడవలి
(ఇ) నాగలి (ఈ) నేల

(ఎ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) పిచ్చుకలు (ఆ) కాకులు
(ఇ) రాజులు (ఈ) చిలుకలు

(ఏ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) భూతకాలం (ఆ) సీతాకాలం
(ఇ) వర్తమానకాలం (ఈ) భవిష్యత్ కాలం

(ఐ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) కత్తి (ఆ) ప్రాంతం
(ఇ) ప్రదేశం (ఈ) చోటు

(ఒ). కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) క్యారెట్ (ఆ) బీట్రూట్
(ఇ) వంకాయ (ఈ) ముల్లంగి

(ఓ). 2797 సంఖ్యను విస్తరించి రాయగా......

(అ) 7 + 70 + 900 + 2000
(ఆ) 2000 + 700 + 90 + 7
(ఇ) 7 + 200 + 9000 + 7
(ఈ) 7000 + 20 + 900 + 7

(ఔ) సెంటీ మీటర్లలో 23 అంగుళాల రిబ్బను పొడవు ఎంత? ( అంగుళము = 2.54సెం.మీ)

(అ) 58.42 (ఆ) 25.4
(ఇ) 80.32 (ఈ) 23.4

(అం) కింది వాటిలో ఒకే సమూహానికి చెందని ఒక దానిని గుర్తించండి.

(అ) 58.42 (ఆ) 25.4
(ఇ) 80.32 (ఈ) 23.4

(అః) ప, ఫ, బ............ మ.

## ఇంగ్లీష్ - వింగ్లీష్

My name is _____ . నా పేరు ________.
I am from ______ .
నేను __________ నుండి వచ్చాను.

My village is very beautiful.
నా గ్రామం చాలా అందంగా ఉంది.

It has many trees and hills.
ఇందులో అనేక చెట్లు మరియు కొండలు ఉన్నాయి.

My village is more beautiful during festivals.
పండుగల సమయంలో మా గ్రామం మరింత అందంగా ఉంటుంది.

I enjoy the festivals with my friends.
నేను నా స్నేహితులతో పండుగలను ఆనందిస్తాను.

We play lots of games.
మేము చాలా ఆటలు ఆడుతాము.

We have Balala Sanghas in our villages.
మా గ్రామాల్లో బాలల సంఘాలున్నాయి.

We learn and play games together at Sangha meetings.
మేము సంఘ సమావేశాలలో కలిసి ఆటలు నేర్చుకుంటాము మరియు ఆడతాము.



వాక్యాలను సాధన చేసి మీ మిత్రులతో మాట్లాడడానికి ప్రయత్నించండి.

## కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి

"Did" అనేది I, you, we, they, he, she, it ఏకవచన మరియు బహువచన విషయాలతో ఉపయోగించబడుతుంది. "Did" అనేది గడిచిన కాలాన్ని సూచిస్తుంది.

Exercise :

I / You / We / They / Rani & Raju — did

I did.
నేను చేశాను.

You did.
మీరు చేశారు

We did.
మేము చేశాము

They did.
వారు చేశారు

Rani & Raju did.
రాణి, రాజు చేశారు

She / He / It / Raju / Rani — did

She did
ఆమె చేసింది

He did
అతను చేశాడు

It did
ఇది చేసింది

Raju did
రాజు చేసాడు

Rani did
రాణి చేసింది

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________




డి.సువర్ణ ,6 వ తరగతి,
జాజిపువ్వు బాలల సంఘం ,
చంద్రగిరి, పెనుకొండ (మం)




డి. అప్సా , 5 వ తరగతి,
గోనిమేకల పల్లి, రొద్దం




డి.సహనరెడ్డి ,
గులాబీ బాలల సంఘం , గొల్లపల్లి.



ఎ.హర్షిత ,
7 వ తరగతి ,
ఎ.పి .జె.అబ్దుల్ కలాం
బాలల సంఘం ,




జి. సాయి , 8 వ తరగతి ,
చాచా నెహ్రు బాలల సంఘం ,
శ్రీ హరిపురం , రామగిరి




టి. ప్రణవి, 4 వ తరగతి,
చంద్రగిరి,
జాజిపువ్వు బాలల సంఘం ,
పెనుకొండ (మం)




ఆర్. రాశిక,
8 వ తరగతి,
గొందిపల్లి ,
కుందేలు బాలల సంఘం




జి. మీనాక్షి, అడవి బాలల సంఘం ,
కలికివాండ్ల పల్లి, రామగిరి(మం)




కె. హేమంత్ కుమార్ ,
7 వ తరగతి , చెరుకూరు ,
నెహ్రు బాలల సంఘం




ఎం.నితిన్ కుమార్ ,
6 వ తరగతి ,
అడవి బాలల సంఘం ,
కలికివాండ్ల పల్లి, రామగిరి(మం)




జి. శరణ్య , 6 వ తరగతి ,
అడవి బాలల సంఘం , కలికివాండ్ల పల్లి,
రామగిరి(మం)





హెచ్. యోగేష్ ,
పావురం బాలల సంఘం ,
తిమ్మాపురం





వై.జనని, 6 వ తరగతి ,
సరోజినీ నాయుడు
బాలల సంఘం ,
పోలేపల్లి, రామగిరి



బి.మోక్షిత ,4 వ తరగతి ,
కుందేలు బాలల సంఘం ,
పెద్దముగాలాయి పల్లి






వై. ప్రజవాల్ , 5 వ తరగతి,
చెర్లోపల్లి, గాంధీజీ బాలల సంఘం





బి.హేమప్రియ,
5 వ తరగతి,
గులాబీ బాలల సంఘం ,
గొల్లపల్లి.






హెచ్. దేప్శిక ,
3 వ తరగతి ,
కురవాండ్ల పల్లి ,
లిల్లి బాలల సంఘం





యు.పూజిత ,4 వ తరగతి ,
చాచా నెహ్రు బాలల సంఘం ,
శ్రీ హరిపురం , రామగిరి





సి.మహేష్ , 5 వ తరగతి ,
నెహ్రు బాలల సంఘం ,
దుబ్బార్ల పల్లి, రామగిరి



నిహారిక , 4 వ తరగతి,
అంబేద్కర్ బాలల సంఘం,
సి.కె.పల్లి.





యస్.దివ్య శ్రీ , 6 వ తరగతి,
రామగిరి ,
గోపాలకృష్ణ గోకలే బాలల సంఘం




హెచ్.నరేష ,
6 వ తరగతి,
సింహం బాలల సంఘం ,
మునుమడుగు, పెనుకొండ





సి.సుదీక్ష ,
6వ తరగతి ,
నరనాగేపల్లి,
రొద్దం



# ప్రకృతితో సహజీవనం

హాయ్ చిన్న లు,
ఎలా ఉన్నారు, ఏంటి సంగతులు?
క్లాసులు బాగా జరుగుతున్నాయా?
హాస్టల్లో ఫ్రెండ్స్ తో హాయిగా గడిచిపోతున్నదా ?

మీ కోసం నేను ఒక కథ చెప్పనా ...
అనగా అనగా మిట్టు అని పిచ్చుక ఉండేది. చెరువు పక్కన అడివిలో ఒక రావి చెట్టు పైన దాని ఇల్లు ఉంది. ఆ ఇంటి ప్రత్యేకత ఏమిటంటే, రావి చెట్టులో ఒక వడ్రంగి పిట్ట ద్వారా మిట్టు తనకు ఒక తొర్ర తయారు చేయించుకుంది.

ఉదయం సూర్యోదయం కాగానే తన గుడిలోకి సూర్యకిరణాలు పడి వెలుతురు వచ్చేలాగా తయారు చేయించుకుంది. అలాగే చెరువులో నీరు తాగడానికి వచ్చే వివిధ జంతువులు పక్షులను చూసి ఆనందిస్తుండేది.

తన ఇంటిని మిట్టు చాలా చక్కగా పరిశుభ్రంగా ఉంచుకొనేది. రకరకాల గింజలు విత్తనాలు తెచ్చి జాగ్రత్తగా పద్ధతి ప్రకారం తన ఇంటిలో దాచుకునేది.

ఒకరోజు ఎక్కడి నుండో ఒక కోకిల వచ్చింది మిట్టు ఇల్లు ఉండే కొమ్మపై కొమ్మమీద గూడు కట్టుకుంది.

అప్పటినుండి ఉదయమే తన కుహు కుహు రాగాలతో మిగిలిన పిట్టలను పలకరించేది. అవి కూడా తిరిగి కోకిల లాగే ఎక్కువగా శబ్దాలతో బదులు చెప్పేవి. కోకిల ఈకలు రాలి మిట్టు ఇల్లు చిందరవందరగా అయ్యేది. రోజులో చాలా సమయం మిట్టు తన ఇంటిని శుభ్రపరచుకోవడానికి వెచ్చించాల్సి వచ్చింది. కోకిల శబ్దాలతో మరియు కోకిల ఈకలతో తన ఇల్లు పాడవడం వల్ల విసిగిపోయిన మిట్టు రావి చెట్టు దగ్గరికి వెళ్లి ఇలా అడిగింది.

నాకు ఈ కోకిల వచ్చిన తర్వాత ప్రశాంతత పోయింది. రోజంతా నేను గింజలు తెచ్చుకోకుండా ఇల్లు శుభ్రం చేసుకుంటూనే ఉండాల్సి వస్తున్నది. నీవు తనని ఇక్కడి నుండి వెళ్ళిపొమ్మని చెప్పవా. దానికి సమాధానంగా రావి చెట్టు.
ఈ ప్రకృతిలో ఇది నాది ఇది నాకు మాత్రమే చెందుతుంది అని ఆలోచించడం సరికాదు. నా కాండంలో వడ్రంగి పిట్ట తన ముక్కుతో పొడిచి ఇల్లు కట్టుకుంటుంది.
ఎన్నో పిట్టలు గూళ్ళు కట్టుకుంటాయి. మట్టిలో నా వేళ్ళ ప్రక్కన ఎలుకలు చుంచులు లాంటివి బొరియలు చేసుకొని నివసిస్తాయి.
వేలాది పురుగులు చిన్న చిన్న ప్రాణులు నా నీడలో సేద తీరుతాయి.

ప్రకృతిలో అందరూ కలిసి సహజీవనం చేయడం ప్రకృతి ధర్మం.
కొద్దిగా సహనంగా ఉంటే మిగిలిన వాళ్లతో కలిసి మెలిసి ఉండటం ద్వారా నీవు కూడా సంతోషంగా ఉండగలవు అని చెప్తుంది.

మిట్టు ఆ మాటలు విన్న తర్వాత తనలో తాను ఆలోచించుకొని కోకిలతో స్నేహం చేసుకుంటుంది. కోకిల మధురమైన పాటలను ఆస్వాదించ సాగింది మిగిలిన పక్షులు జంతువులతో కూడా స్నేహంగా ఉండటం ద్వారా సంతోషంగా జీవిస్తుంది.

చూడు చిన్నారులు సమాజంలో మనం సంతోషంగా ఉండాలంటే చిన్న చిన్న విషయాలకు అసంతృప్తి చెందకుండా ఇతరులలో ఉన్న లోపాలకు, అలవాట్లకు అసహనానికి గురి కాకుండా వారిలో మంచిని మాత్రమే స్వీకరించి సహజీవనం చేయడం ద్వారా సంతోషంగా ఉండగలం అలా ఉంటారు కదూ,

ప్రేమతో మీ మిత్రురాలు
డాక్టర్ విజయలక్ష్మి గారు.



**పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!**

చిరునామ : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
9704039108

the timbaktu collective
life, we celebrate you